క్లుప్తంగా

19న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తిరుమలగిరి : ఈ నెల 19న నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపాలిటీ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, దూపటి రవీందర్ పాల్గొన్నారు.

మూడు పూరి గుడిసెలు, రెండు గడ్డివాములు దగ్ధం



నాగులపాటి అన్నారంలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

పెన్‌పహాడ్ : షార్ట్‌సర్క్యూట్‌కు గురై మూడు పూరి గుడిసెలు, రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఆర్ఐ స్వప్న తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నకిరేకంటి దేవయ్య ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ కావడంతో పూరి గుడిసెకు నిప్పంటుకుంది. ఆ నిప్పు రవ్వలు ఎగిరి పక్కనే ఉన్న మీసాల పున్నయ్య, నకిరేకంటి చిన ఈదయ్య పూరి గుడిసెలపై, రెండు గడ్డివాములపై పడటంతో అవి కూడా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు ఆర్ఐ తెలిపారు. ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను ఆర్పించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ ధనియాకుల కోటమ్మసత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ పరిశీలించారు.

ప్రమాదవశాత్తు పైప్‌లైన్ దగ్ధం

పెన్‌పహాడ్ : ఉపాధి కూలీలు చెత్తచెదారాన్ని తగలబెడుతుండగా ప్రమాదవశాత్తు పంట పొలంలోని పైప్‌లైన్, వ్యవసాయ పరికరాలు దగ్ధమైన సంఘటన మాచారం ఆవాసం అనిరెడ్డిగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల్లో కంపచెట్ల తొలగింపు, పూడిక తీత పనులు చేపట్టారు. కంప, చెత్తచెదారానికి కూలీలు నిప్పు పెట్టి నిర్లక్ష్యంగా వదిలి వెళ్లడంతో గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ పొలంలోని వరికొయ్యలకు నిప్పంటుకుంది. దీంతో విద్యుత్ మోటార్, పైప్‌లైన్‌తో పాటు వ్యవసాయ పరికరాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. గమనించిన రైతులు మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో రూ. 50వేల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత



రోడ్డుపై గుంతల పూడ్చివేత పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, రైతులు

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండా నుంచి రంగారావుపేటకు వెళ్లే రోడ్డు గత కొంత కాలంగా గుంతలమయంగా మారి రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుంది. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు, గ్రామస్తులు కలిసి మంగళవారం రోడ్డు గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికైన అధికారులు స్పందించిన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, ఉప సర్పంచ్ శంకర్, పూలాని, బాలాజీ, రామకృష్ణ, వెంకన్న, సూర్య, బిల్యా, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ జాతర

నాగారం : పసునూర్‌లో గంగదేవమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు జరిపారు.

బీఆర్ఎస్ కమిటీల ఎన్నిక



గానుగుబండలో బూత్‌కమిటీ ఎన్నికలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : గానుగుబండ, సంగెం, మంచతండా, సూర్యతండా గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్ మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి బూత్‌కు ఇద్దరి చొప్పున కన్వీనర్లను, ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమిస్తున్నట్లు తెలిపారు. బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు కుశలవరెడ్డి, దుర్గయ్య, చంద్రయ్య, శ్రీహరి, శ్రీనివాస్, సృజన్, యాదగిరి, పుణ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుదిదశలో మహాప్రస్థానం పనులు



మహాప్రస్థానం పనులను పరిశీలిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి(ఫైల్)



మహాప్రస్థానం వద్ద నిర్మించిన 24 అడుగుల మహాశివుడి విగ్రహం

- త్వరలో మంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- పట్టణ ప్రజలకు తొలగనున్న చివరి మజిలీ ఇబ్బందులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో నిర్మిస్తున్న మహాప్రస్థానం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రూ.3 కోట్లతో పట్టణ నడిబొడ్డున చేపట్టిన మహాప్రస్థానం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. అందమైన గ్రీనరీ, గార్డెనింగ్, ఫుడ్ స్టోరేజ్ షెడ్లు, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, ఇళ్లలో వీలు కానీ వారు ఇక్కడే అపరకర్మలు చేసుకునేందుకు వీలుగా గదులు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాప్రస్థానం వద్ద 24 అడుగుల ఆదిభిక్షువు(శివుడి) ప్రతిమను నిర్మించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా మహాప్రస్థానం నిర్మితమవుతోంది.

త్వరలో ప్రారంభిస్తాం



మహాప్రస్థానం నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. మే చివరి వారం లేక జూన్ మొదటి వారంలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా మహాప్రస్థానాన్ని ప్రారంభిస్తాం. రూ.3 కోట్లతో మహాప్రస్థానంలో సకల సౌకర్యాల ఏర్పాటు జరుగుతోంది. మహాప్రస్థానం చూపరులను ఆకట్టుకుంటుంది. త్వరలోనే మహాప్రస్థానం పేట ప్రజలకు అందుబాటులోకి రానుంది.

– పెడబల్లి రామానుజులరెడ్డి, కమిషనర్

పట్టణంలో నలుదిక్కులా అభివృద్ధి



సూర్యాపేట : శంకుస్థాపన చేస్తున్న మంత్రి



వినతిపత్రం ఇస్తున్న ఐలాపురం గ్రామస్తులు

సూర్యాపేట : పట్టణంలోని 48 వార్డుల్లో నలుదిక్కులా ఎనలేని అభివృద్ధి కొనసాగుతోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 1, 4, 8, 27, 43, 14 వార్డుల్లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాల పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఏ వార్డుకెళ్లి చూసినా అభివృద్ధే కనిపిస్తుందన్నారు. పట్టణంలో విశాలమైన రోడ్లతో పాటుగా సెంట్రల్ లైటింగ్స్, గ్రీనరీతో పేట ప్రజలకు స్వాగతం పలుకుతున్నాయన్నారు. మహాప్రస్థానం, ట్యాంక్‌బండ్‌లు చూస్తే.. అభివృద్ధి అంటే ఏంటో కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వైవీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కమిషనర్ పెడబల్లి రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, మడిపల్లి విక్రమ్, పద్మ, చిరువెళ్ల లక్ష్మీకాంతమ్మ, సత్యనారాయణరెడ్డి, శబరి పాల్గొన్నారు.

చెరువుకు పైపులైన్ వేయాలని వినతి

చివ్వెంల : ఐలాపురంలోని అయిలకుంట చెరువుకు, సూర్యాపేట మండలం బాలెంల గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ నుంచి పైపులైన్ వేసి చెరువును నింపాలని కోరుతూ మంగళవారం మంత్రి జగదీశ్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి రెండు రోజుల్లో చెరువును సందర్శించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మారోజు వీరన్నకు ఘన నివాళి



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో వీరన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : కులవర్గ సిద్ధాంతకర్త మారోజు వీరన్న 24వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం బీసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద వీరన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, బోడ బాలస్వామి, వెంకట యాదవ్, దడిపల్లి వెంకట్, దాసరి శీను, మిరియాల మధు, చెరుకుపల్లి లక్ష్మణ్, గ్యారాల రాంబాబు పాల్గొన్నారు.

మారోజు వీరన్న స్ఫూర్తితో ఉద్యమించాలి

మారోజు వీరన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం వీరన్న 24వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, వెర్పుల లక్ష్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పీవైఎల్ జిల్లా నాయకులు వీరబాబు, సునీల్, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, సుధాకర్, హుస్సేన్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మారోజు వీరన్న ఆశయాలను సాధించాలని పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్త గట్టు మల్లయ్య కోరారు. మంగళవారం మారోజు వీరన్న వర్ధంతి సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు రాంప్రభు, కందుకూరి సోమయ్య, పత్తెపురం యాదగిరి, కడెం లింగయ్య, ఎల్లంల యాదగిరి, కందుకూరి శ్రీను, బ్రహ్మం, రాంబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : కులవర్గ సిద్ధాంతకర్త మారోజు వీరన్న 24వ వర్ధంతిని మంగళవారం అర్వపల్లిలో బీసీపీ, సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీపీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, బోడ బాలస్వామి, నారబోయిన వెంకట్‌యాదవ్, దాసరి శ్రీను, చెరుకుపల్లి లక్ష్మణ్, రాంబాబు, జీడి వెంకన్న, నాగేందర్ నాయక్, బాబూరావు, రమేష్, సరోజ, మిర్యాల మధు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో..



తిరుమలగిరిలో..

కొత్త సభ్యత్వాలు రద్దు చేయాలని ధర్నా



వినతిపత్రం అందిస్తున్న ముదిరాజ్‌లు

భానుపురి : టేకుమట్ల మత్స్యశాఖ కొత్త సభ్యుల సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ సంఘం మాజీ వైస్ చైర్మన్ దాసరి నగేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టేకుమట్ల గ్రామంలో 700 మత్స్యశాఖ కుటుంబాలు ఉండగా కేవలం మూడు కుటుంబాల్లోని 22మందిని కొత్త సభ్యులుగా చేర్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని కొత్త సభ్యులుగా చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అధికారి రూపేందర్ సింగ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీనివాస్‌నాయుడు, నాగేందర్, బంటు యాదయ్య, నక్క నగేష్, ఆంజనేయులు, కాటమయ్య, వెంకన్న, శ్రీనివాస్, భద్రయ్య, పెద్ద కాటమయ్య, సత్యం, శ్రీను, రాములు, వెంకటేశులు పాల్గొన్నారు.

ఆచారాల పేరిట నిర్బంధాలు సరికాదు



మాట్లాడుతున్న చిప్పలపెల్లి రవి

నూతనకల్ : సమాజంలో ఆచార సంప్రదాయాల పేరిట బాలికలపై నిర్బంధాలు కొనసాగించడం సరైంది కాదని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి అన్నారు. మంగళవారం తాళ్లసింగారంలో ఐసీడీఎస్, ఎంవీ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో కిశోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ సంప్రదాయాల పేరిట బాలికలు, మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ బాలికలకు ఉన్నత విద్యను అందించి అన్ని రంగాల్లో బాలురతో సమాన అవకాశాలు కల్పించాలని, లింగ వివక్ష నిర్మూలనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఇందిర, కిషోర బాలికల ప్రతినిధులు ముదిగొండ నిఖిత, మరికంటి ఝాన్సీ, సీత, పూజిత, నందిని పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. మంగళవారం కుంచమర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ ఎల్.చరణ్, పంచాయతీ కార్యదర్శి ఎ.రవీందర్‌రెడ్డి, ఆప్తమాలజిస్టు ఎ.వేణు, దుబ్బాక ఎల్లంరాజు, ఏఎన్ఎం నాగరాణి, వీఓఏ మన్నె సుజాత, మన్నె కోటయ్య, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల : కుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు వైద్యశిబిరాన్ని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు కన్న వీరన్నగౌడ్, ఉప సర్పంచ్ పొన్నం వెంకన్న, పెద్ద గండయ్య, వైద్యాధికారి నాగు నాయక్ పాల్గొన్నారు.

డెంగీ నివారణపై వైద్యసిబ్బంది ర్యాలీలు



తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అర్వపల్లిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సీహెచ్.మణిదీప్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సమతారాణి, శిరీష, స్వరూపాకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు కొరవడిన భద్రత

- పెన్‌పహాడ్ మండలంలో రెండు స్కూళ్లకే ఉన్న నైట్ వాచ్‌మెన్లు
- వేసవి కారణంగా మరో నెలరోజుల పాటు మూసి ఉండనున్న పాఠశాలలు
- రక్షణ లేకపోవడంతో విలువైన సామగ్రి చోరీకి గురయ్యే అవకాశం



గాజులమల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

పెన్‌పహాడ్ : వేసవి సెలవుల దృష్ట్యా అన్ని ప్రభుత్వ పాఠశాలలను మూసి వేశారు. మరో నెల రోజుల పాటు పాఠశాలలు తెరుచుకునే అవకాశం లేదు. కానీ ప్రస్తుతం ఆ పాఠశాలల్లోని సామగ్రికి, పాఠశాలలకు రక్షణ కరువైంది. పెన్‌పహాడ్ మండల పరిధిలోని చాలా ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు గాని, స్కావెంజర్లు, నైట్‌వాచ్‌మెన్లు గాని లేరు. దీంతో పాఠశాలల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ప్రహరీ లేని పాఠశాలల్లో పశువులు చొరబడటంతోపాటు పాఠశాలల్లో సామగ్రి చోరీకి గురయ్యే అవకాశం ఉంది. మన ఊరు-మనబడి పథకం ద్వారా చాలా పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. జిమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ వాచ్‌మెన్లు లేకపోవడం, భద్రత లేమి కారణంగా విలువైన సామగ్రి చోరీకి గురయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. అంతే కాకుండా కొన్ని గ్రామాల్లో పాఠశాలలు ఆకతాయిలకు ఆవాసాలుగా మారాయన్న విమర్శలున్నాయి. గతంలో మద్యం తాగడం, తలుపులు పగలకొట్టి కంప్యూటర్లు లాంటి విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఎత్తుకెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. మండలంలో 8 జిల్లా పరిషత్, 40 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. మన ఊరు -మనబడి కింద 18 పాఠశాలలు ఎంపికవగా వాటిల్లో పనులు నడుస్తున్నాయి. ప్రభుత్వం అన్నారం, గాజులమల్కాపురం పాఠశాలలకు మాత్రమే నైట్ వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసింది. మిగతా ఏ పాఠశాలకు కూడా వాచ్‌మెన్లు లేరు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గ్రామాల్లోని సర్కారు పాఠశాలలకు వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి

పాఠశాలలను అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్న ఆకతాయిలపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలి. అవసరమైన అన్ని పాఠశాలల్లో రాత్రి పూట వాచ్‌మెన్‌లను నియమిస్తే బాగుంటుంది.

– సైదులు, చీదెళ్ల

త్వరలో పాఠశాలలకు వాచ్‌మెన్‌లు



మన ఊరు– మనబడి పథకం కింద పనులు పూర్తయిన మండలంలోని పాఠశాలలకు నైట్ వాచ్‌మెన్‌లను త్వరలోనే కేటాయించనున్నారు. దీంతో మండలంలోని పాఠశాలలకు భద్రత, సామగ్రికి రక్షణ ఉంటుంది.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న ఎస్ఏ.రజాక్

మద్దిరాల : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. మంగళవారం కుంటపల్లి గ్రామంలో బూత్ లెవల్ కమిటీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు 22 మంది బూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి 100మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కన్న వీరన్నగౌడ్, గోల్కొండ మల్లేష్, పొన్న పెద్ద గండయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో ఇటీవల పిడుగుపాటుతో మరణించిన వడకాల సైదులు, బావిలో పడి మరణించిన జీడి వీరయ్య, అకాల మరణం చెందిన జీడి పెదవీరయ్యల కుటుంబాలను మంగళవారం టీఎంపీఎస్ రాష్ట్ర చైర్మన్ ఈదునూరి సంతోష్‌ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.15వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

నాగారం : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గుండు నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మంగళవారం అతడి స్నేహితులు నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.13,000ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిసె రాజు, పూర్ణ, మల్లేష్, గుండు రాజయ్య, సాయిని సైదులు, మానుక నరేష్, ప్రశాంత్, గుండ్లపల్లి హరీష్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982–83 విద్యా సంవత్సరం బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఎర్రపహాడ్ క్రాస్‌రోడ్డులోని పీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



ఆత్మకూర్(ఎస్) : వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ స్వర్ణలత



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఆత్మకూర్(ఎస్) : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ మర్ల స్వర్ణలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు, యువకులు క్రీడలపై దృష్టిపెట్టాలని, క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్ళ వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ జానకమ్మ, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంఈఓ పి.ధారాసింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శంకర్‌నాయక్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకటేశ్వర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 16నుంచి 25 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఇమాంపేట ఆదర్శ కళాశాలలో..

సూర్యాపేట రూరల్ : 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఇమాంపేట ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీల లో గ్రూపునకు 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన బాల, బాలికలు కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్ : ఆపదలో ఉన్న వారిని సీఎం సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయునిగూడెం, అనుములగూడెంలో లబ్ధిదారులకు మంజూరైన రూ.1.76 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకుడు అట్లూరి హరిబాబు, కౌన్సిలర్ ఎ.గంగరాజు, అమర్‌గౌడ్, ప్రదీప్, గురవయ్య, ముక్కంటి, నాగరాజు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుంచే పంచామృతాలతో అభిషేకం, సింధూరాభిషేకాలు జరిపారు. ఆకుపూజ, పుష్పాలంకరణ, మహర్నివేదన గావించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దాతల సహకారంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు, వీరేపల్లి రామారావు, దాతలు పాల్గొన్నారు.

ఉపాధి కూలి చెల్లించాలి

మునగాల : ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలకు ఆరు వారాలు గడుస్తున్నప్పటికీ కూలి డబ్బులు చెల్లించకపోవడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని తాడువాయి గ్రామ శివారులో ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు నిర్వహించే ప్రదేశంలో సౌకర్యాలు అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సొంపంగు జానయ్య, అరె.రామకృష్ణారెడ్డి, ఉపాధి హామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.